iSprout
Inspiring Workspaces

# చెన్నై ఐటీ కారిడార్‌లో ఐస్ప్రౌట్ సెంటర్

సాక్షి, చెన్నై: చెన్నైలో వర్కింగ్ స్పేస్‌ల అవసరాలను తీరుస్తున్న ఐస్ప్రౌట్ సంస్థ కొత్త సెంటర్‌ను చెన్నై ఓఎంఆర్‌లోని ఐటీ కారిడార్‌లో ఏర్పాటు చేసింది. సుమారు 60 వేల చదరపు అడుగుల్లో 1,100 సీట్ల కెపాసిటీతో కూడిన ఈ సెంటర్‌ను చెన్నైలోని ఓఎంఆర్, పెరుంగుడి ప్రాంతంలోని శరవణ మ్యాట్రిక్స్ టవర్‌లోని ఐదు, ఆరో అంతస్తుల్లో ఐస్ప్రౌట్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. దీని గురించి ఐస్ప్రౌట్ సీఈఓ, సహ వ్యవస్థాపకులు సుందరి పాటిబండ్ల వివరిస్తూ, హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో తమ కార్యకలాపాలు చేపట్టినట్టు తెలిపారు. చెన్నైలో ఇది తమ రెండో కేంద్రం అని వినియోగదారులకు అవసరాలకు అనుగుణంగా ముఖ్యంగా కంపెనీ ఇన్ కార్పొరేషన్, అకౌంటింగ్, పెరోల్, రిజిస్ట్రేషన్స్లు, జీఎస్టీ ఫైలింగ్,



ఐస్ప్రౌట్ సెంటర్‌లో సేవలు

టీడీఎస్ ఫైలింగ్, ట్యాక్స్ అండ్ ఆడిట్ వంటి వ్యాపార సహాయ సేవలను అందించే విషయంలో పూర్తి స్థాయి సర్వీస్డ్ ఆఫీసు స్థలాల డిమాండ్‌లను ఐస్ప్రౌట్ అందిస్తుందని వివరించారు. త్వరలో బెంగళూరు, నోయిడా, గుర్గావ్‌లలో తమ సంస్థ సేవలకు తగ్గ సన్నాహాలు చేపట్టినట్టు తెలిపారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Sun, 02 February 2020
https://epaper.sakshi.com/c/48597354